@netifocusnews @focustv www.netifocusnews.com

TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || శుక్రవారం 29, డిసెంబర్ 2023 || పేజిలు: 04



## తెలంగాణలో ప్రజాపాలన

# సందడి

### ఆరు గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ షురూ..

## తమది దొరల ప్రజా ప్రభుత్వం కాదు..

- మంత్రులు, ఎమ్మెల్యేల కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి
- ప్రజా ప్రభుత్వంగా పనులు నెరవేరుస్తామన్న దామోదర

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్28:

**తెలంగాణ ప్రజాపాలన** సందడి షురూ అయిందని.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పలు జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్‌లో మిగతా 2లో..



# దరఖాస్తులు షురూ..

ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తు స్వీకరణ ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

అర్హులందరికీ పార్టీలకు అతీతంగా ఆరు గ్యారంటీలు అందజేస్తాం..



తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 28:

**ఆరు హామీల** అమలుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు.గురువారం మండలంలోని ఫత్తేపురం గ్రామంలో ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.అధికారులు స్థానికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ఆధారంగా అర్హులైన వారిని ఆయా సంక్షేమ పథకాల లబ్ధికి ఎంపిక చేస్తామని తెలిపారు. ఉద్యోగులు విసుక్కోకుండా దరఖాస్తుదారులతో మర్యాదగా మాట్లాడి మంచి కార్యక్రమం చేపట్టామనే అభిప్రాయం ప్రజల్లో తీసుకురావాల న్నారు. జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలన విజయవంతం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతీ కుటుంబానికి అందేలా దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు.సీఎం రేవంతరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రజాపాలన సాగుతుందని అన్నారు. అధికారులు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు తీసుకోవడానికి ప్రజల వద్దకే వస్తారన్నారు. మిగతా 2లో..



## నగరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

వివరాలు 02లో...



## గతిశక్తి ద్వారా చెంచుల స్థితిగతులపై

# అధ్యయనం



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ డిసెంబర్ 28:

నాగర్ కర్నూల్ జిల్లాలో నల్లమల ఏజెన్సీ ప్రాంతంలో చెంచుల జీవన విధానం.. వారికి కావలసిన కనీస మౌలిక వసతుల పై అధికారులు పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు.కేంద్ర ప్రభుత్వం నివేదించిన ఆదేశాల ప్రకారం.. చెంచుల అభివృద్ధికి సంబంధించిన సంపూర్ణ నివేదిక తయారు చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అడవి ప్రాంతంలో జీవిస్తున్న ఆదివాసి చెంచుల (పీవీటీజీ) జీవన విధానం పై గత ఆరు నెలల క్రితం కేంద్రం మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ ఇండియా ద్వారా, పీఎం జన్మన్ పథకం ద్వారా సమగ్ర అధ్యయనం చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ ఏడాది ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో జిల్లా కలెక్టర్ ఐటీడీఏ ఇన్చార్జి పీఓ పి ఉదయ్ కుమార్ జిల్లాలోని 88 చెంచు హేబిటేషన్లలో సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ జిల్లాలో 424 కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం లేని గృహాలుగా గుర్తించినట్లు తెలిసింది. మిగతా 2లో..




## కనీసం పది సీట్లు

# గెలవాలి

### మోడీకి కానుకగా ఇచ్చేలా పనిచేయండి

- బిజెపి శ్రేణులకు అమిత్‌షా దిశానిర్దేశం
- 350 సీట్లతో బిజెపిదే మళ్లీ అధికారమని వ్యాఖ్య

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్28:

**పార్లమెంట్ ఎన్నికల్లో 35 శాతానికి** పైగా ఓట్లు సాధించి.. తెలంగాణ నుంచి 10 సీట్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బహుమతిగా ఇవ్వాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఒక రోజు తెలంగాణ పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు విచ్చేసిన అమిత్ షా.. కొంగరకలాన్‌లో నిర్వహించిన బీజేపీ విస్తృతస్థాయి సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తెలంగాణలో ఒక్క ఎమ్మెల్యే సీటు మాత్రమే సాధించిందని.. అయితే తాజా ఎన్నికల్లో 8 సీట్లతో మెరుగైన ఫలితాలు సాధించామని చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ తప్పకుండా అధికారంలోకి మిగతా 2లో..





## గాంధీభవన్‌లో కాంగ్రెస్

# ఆవిర్భావ దినోత్సవం

- జెండావిష్కరించిన మహేశ్ కుమార్ గౌడ్
- కార్యకర్తల కృషి ఫలితంగానే అధికారం

నేటి ఫోకస్ న్యూస్, ఎస్ఆర్ న్యూస్, హైదరాబాద్-డిసెంబ్28:

**కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ** దినోత్సవ వేడుకలు గాంధీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు తీసుకెళ్లి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..

నేటి ఫోకస్ న్యూస్ అను నిత్యం...ప్రజా పక్షం... తెలుగు డిజిటల్ దినపత్రిక


సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాదరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.

ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

9848488596

FOCUS TV TELUGU అనునిత్యం - ప్రజా పక్షం





# దరఖాస్తులు షురూ..




(మొదటి పేజీ తరువాయి..)

పదేళ్ల గడీల పాలన అంతమై రాష్ట్రంలో ప్రజా పాలన ఆరంభమైందన్నారు. ప్రతీ వార్డు, గ్రామంలో 100 మందికి కౌంటర్ ఏర్పాటుచేశామని,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆరు పథకాలకు అర్హులైన వారే దరఖాస్తు చేసుకోవాలని,అర్హతలు లేని వారు దరఖాస్తు చేసుకొని సమయం వృధా చేసుకోవద్దన్నారు.ఏదైనా పని కోసం అధికారులు డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని,లంచాలు తీసుకున్నట్లు తేలితే వారిపై చర్యలు ఉంటాయన్నారు.అప్పులపై స్వేద పత్రం విడుదల చేసిన బీఆర్ఎస్ నాయకులు, ముందు కల్వకుంట్ల కుటుంబ ఆస్తులపై సౌధ పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేయాలని ఎవరైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం తరపున చర్యలు తప్పవన్నారు. పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన పథకాల్లో రెండు అమలు చేశామని త్వరలో మిగత హామీలను అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి,ఎంపీడీవో సింగారపు కుమార్, సర్పంచ్ గూడెల్లి సోమనరసమ్మ వెంకన్న,కో ఆప్షన్ సభ్యుడు అంకూస్,ఎంపీఓ గౌస్,వైద్యాధికారి డాక్టర్ జ్వలిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.







# గతిశక్తి ద్వారా చెంచుల స్థితిగతులపై అధ్యయనం

(మొదటి పేజీ తరువాయి..)

**గతిశక్తి యాప్ ద్వారా..**



కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఏజెన్సీ అడవులలో జీవిస్తున్న ( పీటీజీ) ల జీవన విధానం పై 'గతి శక్తి' యాప్ ద్వారా సమగ్ర నివేదిక తయారు చేయాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.అలాగే మన్ననూర్ ఐటీడీఏ పరిధిలో ఉన్న మహబూబ్ నగర్, నల్గొండ, వికారాబాద్ రంగారెడ్డి జిల్లాలో కూడా డీటీడీవోల ద్వారా నివేదికలు తయారు చేసేందుకు కేంద్రం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసి చెంచులు, గోండులు, కోయగుత్తులు, కొండారెడ్డిలు వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో పిలువబడుతున్న ఆదివాసీ గిరిజనుల జీవన విధానం, వారు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం కనీస మౌలిక వసతుల కల్పన కోసం చర్యలు చేపట్టేందుకు దేశవ్యాప్తంగా సుమారు రూ.24 వేల కోట్లు కేటాయించినట్లు సమాచారం. జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి బుధవారం అమ్రాబాద్ మండలం మన్ననూర్ డీటీడీఓ కార్యాలయంలో నేటి ఫోకస్ న్యూస్ తో మాట్లాడారు.నాగర్ కర్నూల్



జిల్లాలో నల్లమల్ల ఏజెన్సీ ప్రాంతంతో సుమారు 88 చెంచు హాబిటేషన్ గుడాలలో ఐజీడీఏ సీనియర్ మేనేజర్ జాఫర్ సూచనలతో చెంచుల జీవన విధానం, వారికి కావలసిన కనీస మౌలిక వసతుల పై పూర్తిస్థాయి సర్వే చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నివేదించిన ఆదేశాల ప్రకారం.. చెంచుల అభివృద్ధికి సంబంధించిన సంపూర్ణ నివేదిక తయారు చేశామని అధికారులు తెలిపారు.ఈ మేరకు కేంద్ర సెంట్రల్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫ్ ఇండియా మోట అధికారి భాగ్యరాజ్ నేడో.. రేపో మన్ననూరుకు రానున్నారన్నారు.ఈ నివేదిక సంబంధించి బుధవారం ఆన్లైన్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారన్నారు.కే ంద్ర విద్యా సూచనల సలహాలతో ఆ నివేదికను అందజేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని సిద్ధం చేసినట్లు డీటీడీవో తెలిపారు.

# తెలంగాణలో ప్రజాపాలన సందడి

(మొదటి పేజీ తరువాయి..)

6 గ్యారెంటీలకు సంబంధించి 'ప్రజాపాలన' దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ప్రజలెవరకూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, ఇది దొరల ప్రభుత్వం కాదని ప్రజల ప్రభుత్వమని అన్నారు. మా పార్టీలోకి వస్తేనే ఇల్లు ఇస్తామని, పథకాలు అందిస్తామనే ప్రభుత్వం తమది కాదని చెప్పారు. 'పదేళ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదు. ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం మాది. ప్రజాపాలన అందిస్తామని చెప్పి ఒప్పించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. మేం ఇచ్చిన 6 గ్యారెంటీలను ప్రజల సమక్షంలోనే అమలు చేస్తున్నామని వివించారు. ప్రజల వద్దకే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. అర్హులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి వంద కుటుంబాలకు ఓ కౌంటర్ పెట్టి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. ఈ రాష్ట్ర సంపదను ప్రజలకు అందిస్తాం. ప్రతి ఊరిలోనూ కౌంటర్ ఉంటుంది. జనవరి 6 వరకూ



దరఖాస్తులు స్వీకరిస్తారని భట్టి వెల్లడించారు. మనది ప్రజల ప్రభుత్వమని దొరల ప్రభుత్వం కాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజల దగ్గరకే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, తాను పాదయాత్ర చేస్తున్న సమయంలో మహిళలు వారి సమస్యలు చెప్పుకున్నారని, ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం మనదన్నారు. తొమ్మిదేళ్లలో ఒక రేషన్ కార్డుకు దరఖాస్తు తీసుకోలేదని, ప్రజాపాలన అందిస్తామని చెప్పి ప్రజలను ఒప్పించి ప్రభుత్వం ఏర్పాటు చేశామని, తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజల సమక్షంలో అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. పదేళ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదన్నారు. ప్రజలు దగ్గరకు వెళ్లి ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి చేస్తున్న కార్యక్రమమే ప్రజాపాలన అని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎంఎల్ఏ మల్‌రెడ్డి రంగారెడ్డి, కలెక్టర్ గౌతమ్, తదితరలు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమైంది. అభయహస్తం గ్యారంటీల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. సంగారెడ్డి జిల్లాలో కార్యక్రమాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. మెదక్ జిల్లాలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తుందన్నారు. ప్రభుత్వం మీ ముందు వచ్చిందని... మీ దరఖాస్తులు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వాలు అంటే ప్రజలు నిర్ణయించి అధికారం ఇస్తారన్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

# నగరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**ఎస్ఆర్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్ 28:**

హైదరాబాద్ నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ముఠా సభ్యుల నుంచి 100 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. న్యూఇయర్ వేడుకలకు గోవా నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. డ్రగ్స్ పట్టుబడిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

# సైబరాబాద్ పరిధిలో ఇద్దరు సిఐల సస్పెన్షన్

**– విధి నిర్వహణలో అలసత్వంపై సిపి చర్య**

**ఎస్ఆర్ న్యూస్, హైదరాబాద్, డిసెంబర్28:**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు సీఐలను సీపీ అవినాశ్ మహంతి సస్పెండ్ చేశారు.. కేపీ హెచ్ బీ సీఐ వెంకట్, ఎయిర్ పోర్ట్ సీఐ శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. భార్యాభర్తల మధ్య వివాదంలో జోక్యం చేసుకుని ఓ వ్యక్తిని చితక బాదిన కేసులో సీఐ వెంకట్‌ను , ఓ కేసులో సరిగా విచారణ చేయ నందుకు శ్రీనివాస్ ను సస్పెండ్ చేశారు. కొన్నిరోజుల క్రితం నిజాంపేట్ రోడ్ ప్రశాంత్ నగర్ కాలనీలో ఉండే ప్రణీత్ అనే యువకుడిని కేపీహెచ్ బీ పోలీసులు ఓ కేసు ఎంక్వైరీ కోసం విచారణకు పిలిచారు. అయితే పోలీస్ స్టేషన్ లో తనను తీవ్రంగా కొట్టారని, థర్డ్ డిగ్రీ ప్రయోగించారని బాధితుడు ఆరోపించాడు. తీవ్ర గాయాలైన ప్రణీత్ ముందుగా కొండాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స తీసుకుని మెరుగైన ట్రీట్ మెంట్ కోసం కొన్నిరోజుల తర్వాత గాంధీ ఆస్పత్రికి వెళ్లాడు. ఈ విషయం సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి దృష్టికి వెళ్లడంతో విచారణకు ఆదేశించారు. ఇవాళ సస్పెండ్ చేశారు.

# గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



(మొదటి పేజీ తరువాయి..)

కోరారు. రాహుల్ గాంధీ త్వరలో చేపట్టే యాత్రను విజయవంతంగా చేపట్టాలని, ప్రతి కార్యకర్త తమ వంతు సహకారం అందించాలని మహేష్ కుమార్ వినతి చేశారు. భారత జాతీయ కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. 1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మందితో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్యం÷-ర తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ అని అన్నారు. ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్యం÷-ర తెచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం, మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు. 50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పుకొచ్చారు. గాంధీ, నెహ్రూల కలయిక ఈ దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు. వేలాది మంది త్యాగం, వారి జైలు జీవితం వారి నిస్వార్థ సేవతోనే నేడు మనం స్వతంత్ర దేశంలో అన్ని హక్కులను అనుభవిస్తూ జీవిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ 139 ఏళ్లుగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నెలదొక్కుకుందంటే ఆ పార్టీ మూల సిద్దాంతాలు.. పార్టీలోని నాయకులు కారణమన్నారు. సోనియమ్మ, పీవీ, మన్మోహన్, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి వాళ్ళు దేశం కోసం నిరంతరం శ్రమించారు. దేశానికి స్వాతంత్యం÷-ర తెచ్చిన తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని చెప్పుకొచ్చారు.

## కనీసం పది సీట్లు

# గెలవాలి..

(మొదటి పేజీ తరువాయి..)

వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కచ్చితంగా 64 సీట్లు నుంచి 95 సీట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే.. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 35 శాతానికి పైగా ఓట్లు సాధిస్తామని, 10 సీట్లకు పైగా గెలుస్తామని అమిత్ షా నమ్మకం వెలిబుచ్చారు. తమ ప్రభుత్వం మాదిగ సామాజిక వర్గానికి అండగా ఉంటుందని, ఆ వర్గానికి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ కుటుంబ పార్టీలేనని విమర్శించారు. తెలంగాణలో కుటుంబ పాలన నుండి విముక్తి పొందామని, దేశంలో కూడా కుటుంబ పాలన రాకుండా చూసుకోవాలని అన్నారు. 2024 జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా 350కి పైగా సీట్లు వస్తాయని.. ప్రతి కార్యకర్త పార్టీ నాది, దేశం మనది అనే భావనతో పని చేస్తే అఖండ విజయం సాధిస్తామని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం తొమ్మిది సంవత్సరాల్లో తొమ్మిది లక్షల కోట్లకు నిధులు ఇచ్చిందని అమిత్ షా అన్నారు. గురువారం తెలంగాణకు విచ్చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 350కి పైగా సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా వచ్చిందని, దానికి వేవ్ లేదని విమర్శించారు. ఈసారి కూడా కేంద్రంలో బీజేపీనే అధికారంలోకి వస్తుందని ఆయన నమ్మకం వెలిబుచ్చారు. ప్రతి కార్యకర్త.. పార్టీ నాది, దేశం మనది అనే భావనతో పని చేయాలని పిలుపునిచ్చారు. అలా పని చేస్తే.. తప్పకుండా లోక్‌సభ ఎన్నికల్లో 350 నుండి 400 సీట్లు వస్తాయని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తల్ని అభ్యర్థించారు. పార్లమెంట్ ఎన్నికలు ఒక వ్యక్తికి చెందినవి కావని.. దేశానికి, దేశ భవిష్యత్తుకు సంబంధించినవని చెప్పు కొచ్చారు. అదే సమయంలో.. విభేదాలు మరిచిపోయి 2024 లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధం కావడంపై దృష్టి పెట్టాలని రాష్ట్ర నాయకుల్ని అమిత్ షా ఆదేశించారు. రాష్ట్ర నేతల మధ్య విభేదాల కారణంగానే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదని ఆయన చెప్పినట్లు తెలిసింది. వచ్చే ఏడాది జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు సహకరించాలని నేతల్ని సూచించారు. తెలంగాణ బీజేపీ నేతలతో వ్యూహాలపై చర్చించి, తదనుగుణంగా వారికి దిశానిర్దేశర చేశారని తెలిసింది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లను లక్ష్యంగా చేసుకుని మరింత కష్టపడి పనిచేయాలని కోరిక ఆయన.. పార్టీ స్థితిగతులపై నిర్వహించే సర్వే ఆధారంగా సిట్టింగ్ ఎంపీలు, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు కేటాయిస్తామని తేల్చి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను గుర్తించి, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని నాయకులను కోరారు. కాగా.. ఒక రోజు పర్యటనలో భాగంగా అమిత్ షా గురువారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు చేరుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డితో పాటు బండి సంజయ్, ఈటెల రాజేందర్ ఆయనకు శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. పార్టీ నేతలతో భేటీ అయిన తర్వాత చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కొంగరకలాన్‌లోని శ్లోక సమ్మేళనం లో పార్టీ నేతలతో షా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడి నుంచి జాతీయ స్థాయి నాయకుల వరకు అందరూ పాల్గొన్నారు.

## హైదరాబాద్ చేరుకున్న అమిత్ షా

**– ఎయిర్‌పోర్టులో బిజెపి నేతల ఘన స్వాగతం**

**ఎస్ఆర్ న్యూస్, హైదరాబాద్, డిసెంబర్28:**

బీజేపీ అగ్రనేత,కేంద్ర హోంమంత్రి అమిత్ షా నగరానికి చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అమిత్ షాకు కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల, తరుణ్ చుగ్ పొంగులేటి తదితరులు స్వాగతం పలికారు. ఎయిర్పోర్ట్ నుంచి నోవాటెల్ హోటల్‌కు కేంద్ర హోంమంత్రి బయలుదేరి వెళ్లారు. నోవాటెల్ హోటల్లో బీజేపీ ముఖ్య నేతలతో షా సమావేశం కానున్నారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులపై రాష్ట్ర నేతలతో అమిత్ షా చర్చించనున్నారు. నేరుగా ఆయన చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయానికి వెళ్ళాఉ.అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించనున్నారు. 3:50 గంటలకు కొంగరకలాన్‌లోని శ్లోక కన్వెన్షన్‌కు కేంద్రహోంమంత్రి చేరుకుంటారు. గంటన్నర పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. పార్లమెంట్ ఎన్నికలపై రాష్ట్రనేతలకు బీజేపీ అగ్రనేత దిశానిర్దేశం చేయనున్నారు. సాయంత్రం కొంగరకాలన్ నుంచి శంషాబాద్ నోవాటెల్ హోటల్‌కు చేరుకుంటారు. సాయంత్రం నోవాటెల్‌లో 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశంకానున్నారు.

# కాంగ్రెస్ జెండా...అందరికీ అండ...

### పార్టీ కార్యకర్తలను కంటి రెప్పలా చూసుకుంటా..
### కాంగ్రెస్ పార్టీ 138 ఆవిర్భవ దినోత్సవవేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)**



జి. శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 28 : కాంగ్రెస్ పార్టీ జెండా పేదలందరికీ అండగా ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ దగ్గర ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ని కష్టాల్లో ఉన్న పార్టీ ని వీడకుండా పని చేసిన వారి ని కడుపులో పెట్టుకుని చూసుకుంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కల్ప వృక్షం లాంటిదని, ప్రజలకు వరాలు ఇవ్వడమే తప్ప ఇబ్బందులకు ఏనాడు గురి చేయలేదని, కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్త ఒక యుద్ధ సైనికులతో సమానమని ఆయన అభివర్ణించారు. నిరుపేదలకు అండగా నిలిచేందుకే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అర్హులైన లబ్ధిదారుల కోసం నేటి నుంచి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. అర్హులైన నిరుపేదలందరూ ఈ ఆరుగ్యారంటీల పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, పట్టణ కౌన్సిలర్లు బ్రహ్మం,చీర్ల సత్యం సాగర్,విభూది నారాయణ, మధు సుజాత, వెంకటేష్, లక్ష్మీ, రవియాదవ్, లక్కాకుల సతీష్ కుమార్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు శంకర ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, నాగవరం మధుగౌడ్, మాజీ కౌన్సిలర్ జీజే శ్రీనివాసులు, వెంకటేశ్వర్ రెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి ,కోట్ల రవి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రజల వద్దకు శాసనసభ్యులు

**మిర్యాలగూడ డిసెంబర్: 28 ( నేటి ఫోకస్ న్యూస్)**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీలను ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ పట్టణంలోని 1,2,3,4,5,6,8 వార్డ్ లలో పర్యటించి దరఖాస్తు ఫార్మ్ అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రజా పాలన కార్యక్రమం ఈరోజు నుండి మొదలుకొని జనవరి 06 వ తేదీ వరకు కొనసాగుతుంది .. కావున ప్రజలు అందరూ సంయవనం పాటిస్తూ అధికారులకు సహకరిస్తూ తమ దరఖాస్తులు అందజేయాలని కోరారు.. ఈ దరఖాస్తు అప్లికేషన్ ఫార్మ్ లు బయట ఎక్కడ కానరాదని, ప్రభుత్వమే ఉచితంగా ప్రతీ ఒక్కరికీ అందజేస్తుందని అన్నారు.. అలాగే రేషన్ కార్డు లేని వారు ఎవ్వరు నిరుత్సాహ పడకూడదని, రేషన్ కార్డు లేకపోయినా కూడా అప్లికేషన్ చేసుకోవచ్చని అన్నారు.. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది పడకుండా ప్రతిఒక్కరి దగ్గర అప్లికేషన్ ఫార్మ్ తీసుకోవాలి అని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, టౌన్ ప్రెసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్స్ శాగ నాగలక్ష్మి జలెందర్ రెడ్డి, ముందిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మ, మరియు కాంగ్రెస్ నాయకులు మేకల శ్రీనివాస్, బంటు లక్ష్మీనారాయణ, అంబటి క్రిష్ణ, అవుట శ్రీనివాస్ వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడుకలు

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)**
**ఆర్ భరత్ డిసెంబర్ 28**



అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో తెలంగాణ పిసిసి అధ్యక్షులు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ఆదేశానుసారం భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బొంత బాలకకిష్టయ్య జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చి భారతదేశంలో అనేక సంస్కరణలు చేపట్టి భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి బాటలు వేశారు భారతదేశంలో అన్ని మతాలను అన్ని కులాలను సమాంతరంగా చూస్తూ స్వేచ్ఛ సమానత్వం ఉండేలా పరిపాలన అందించారు తెలంగాణ ప్రజల చిరకాల కోరిక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఏవైతే హామీలు ఇచ్చారు వాటిని అమలు చేయడానికి అధికారంలోకి వచ్చిన 20 రోజులలోనే ఆరు గ్యారెంటీలలో నాలుగింటిని అమలు చేస్తూ మిగతా అన్ని హామీలను ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ బొంత జగన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరుముల మల్లయ్య సింగల్ విండో మాజీ డైరెక్టర్ రామకృష్ణ యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జక్క రామాంజనేయులు గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ ప్రధాన కార్యదర్శి చోట ముత్యాలు ఎస్సీ సెల్ మండల నాయకులు ఏడెల్లి సైదులు చిరుగోరి రాజయ్య సీనియర్ నాయకులు ఏట లక్ష్మయ్య రాములు ఎడెల్లి కృష్ణ బొంత బాలస్వామి దొడ్ల శంకర్ యాదవ్ జాల రేణయ్య పెరుమాళ్ళ రాజు బాలయ్య ఎండి సయ్యద్ యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గుద్ధటీ రాజు మారేడు రమేష్ చంటి నరేందర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు




## రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూర్ తహసిల్దార్ బి. వినోద్ కుమార్.**

**అమర్ సింగ్ తండాలో ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ...**

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 28:**
రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు తహసీల్దార్ బీ వినోద్ కుమార్ ప్రజలను కోరారు.గురువారం మండలంలోని అమర్ సింగ్ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, స్థానిక సర్పంచ్ హపావత్ సురేష్ నాయక్ లతో కలసి తహసిల్దార్ ప్రజలు అందజేసిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు జాగా ఉండి ఇంటి నిర్మాణం కోసం మరియు వృద్ధాప్య పెన్షన్, వంట గ్యాస్, మహాలక్ష్మి స్కీం, విద్యుత్ బిల్లు లలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ అంకుష్ ప్రజాపాలన టీమ్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## అయోధ్య శ్రీరామ అక్షితలకు ఘన స్వాగతం

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)28:**
అయోధ్య శ్రీ రామ మందిరం లో జనవరి 22న శ్రీ బాల రాముని నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ట గావించబడుతున్న సందర్భంగా జనవరి 1 నుండి 15 వరకు దేశ వ్యాప్తంగా పంపిణీ చేయబోతున్న ఆహ్వాన పత్రిక, అయోధ్య రామాలయం ఫోటో, అయోధ్య లో పూజింప బడిన అక్షితలను ఈ రోజు తొర్రూరు లో ఆహ్వానించి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రతిష్టించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీకాంత్, విశ్వహిందూ పరిషత్ జిల్లా గౌరవ అధ్యక్షులు చలువా ది సత్యనారాయణ, వికాస తరంగిణి బాధ్యులు ప్రసూన, ప్రభావతి, ఇమ్మడి రాంబాబు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు దారం కుమారస్వామి,నాళ్ల కృష్ణ మూర్తి, డాక్టర్ రామారా వు, గూడ సురేందర్, గుజరాతి శివకుమార్, ఉపేందర్, తూర్పా టి అబ్బ స్వామి, ప్రొద్దుటూరి రుద్రదేవ్,తూర్పాటి వెంకటేశ్వ ర్లు దాసరోజు హృతిక్ శర్మ, తిర్లపురం సందీప్ పాల్గొన్నారు.

## శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలను తుది నిర్ధారణ చేసుకోవాలి

**జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నే టి ఫోకస్ న్యూస్)**
**చారకొండ వెంకటేష్ డిసెంబర్ 28:**



2023 శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఈనెల 29 ఉదయం 10:30 గంటల లోగా ఎన్నికల సందర్భంగా వారు చేసిన ఖర్చుల వివరాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించలన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో అకౌంట్స్ తుది నిర్ధారణ చేసుకోవాలని శాసనసభ ఎన్నికల ఖర్చుల నిర్వహణ కమిటీ నోడల్ అధికారి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఖర్చుల వివరాలు, అకౌంట్లు సమర్పించని అభ్యర్థులు 6 సంవత్సరాల వరకు ఎలాంటి ఎన్నికలలో పోటీ చేసేందుకు అనర్హులుగా ప్రకటించబడతారని, అందువల్ల జిల్లాలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలలో శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిన అన్ని పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు తప్పనిసరిగా వారివారి ఖర్చుల వివరాలను సమర్పించాల్సిందిగా ఆయన కోరారు. ఈ నెల 29 న నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు బేరా రామ్ చౌదరి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ల ఆధ్వర్యంలో అభ్యర్థుల ఖర్చుల వివరాలను తుది నిర్ధారణ చేసి ఎన్నికల సంఘానికి సమర్పిస్తారని, ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

## జన్మదిన వేడుక కార్యక్రమంలో పాల్గొన్న మాజి శాసనసభ్యులు

ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి
( నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 28



**అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గ్రామానికి చెందిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల వెంకటేష్ కూతురు భవ్య శ్రీ ప్రథమ జన్మదిన వేడుక కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన అచ్చంపేట మాజి శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గువ్వల బాలరాజు మరియు గ్రామ సర్పంచ్ శ్రీ రామ్ నాయక్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.**

# కాంగ్రెస్ తోనే సామాన్యులకు న్యాయం

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 28:** కాంగ్రెస్ తోనే సామాన్యులకు న్యాయం సాధ్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి రాజేందర్ రెడ్డి లు తెలిపారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండలంలోని పత్తేపురం గ్రామంలో గురువారం నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ అని అన్నారు.ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం, మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు. 50 ఏళ్ల పాటు






దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పుకొచ్చారు. సోనియమ్మ, పీవీ, మన్మోహన్, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి వాళ్ళు దేశం కోసం నిరంతరం శ్రమించారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు తీసుకెళ్లి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని కోరారు.రాహుల్ గాంధీ త్వరలో చేపట్టే యాత్రను విజయవంతంగా చేపట్టాలని, ప్రతి కార్యకర్త తమ వంతు సహకారం అందించాలన్నారు. పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడంలో పార్టీ కార్యకర్తలకు కృషి మరువలేని తెలిపారు. టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, నర్కూటి గజానంద్,తూనం రోజా ప్రభుదాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పెదగాని సోమయ్య, మొగుళ్ల అశోక్ గౌడ్,చాపల బాపురెడ్డి,జలకం శ్రీనివాస్,కొమరయ్య,ధరావత్ సోమన్న, అశోక్ రెడ్డి,బిక్షం గౌడ్,ఎన్ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ యాదవ్,యూత్ మండల అధ్యక్షుడు అభిరాం నాయక్, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్,మహిళా మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఉపాధ్యక్షురాలు శీలం హరిత, నాయకులు అలువాల సోమయ్య, రామ్మూర్తి యాదవ్,మల్లేష్ గౌడ్, మహేందర్, శ్రీనివాసచారి,దీకొండ శ్రీనివాస్, వరప్రసాద్, ముదసాని సురేష్,మధు, వెంకట్ రెడ్డి, కిషన్ యాదవ్, మనోహర్, ముదసాని సురేష్,భూతం భరత్,దేవేందర్ రాజు, రాణి,యశోద తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్**

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 28:** ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గాంగ్వర్ ఆదేశించారు. గురువారం నుండి జిల్లాలో ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. పెబ్బేరు మండలం పెంచికల్ పాడు, బూడిదపాడు గ్రామాలను సందర్శించిన అదనపు కలెక్టర్ అక్కడ ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ప్రజలకు తాగు నీరు, కుర్చీలు తదితర ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. అభయ హస్తం గ్యారంటీల ప్రింటెడ్ ప్రోఫార్మా లేకుంటే జిరాక్స్ ఫారాలను సైతం స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ఆన్లైన్ లో సైతం ఫారాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వాటిని ప్రింట్ తీసుకోవచ్చు అన్నారు. జనవరి, 6వ తేది వరకు గడువు ఉన్నందున అర్హులైన లబ్దిదారులు అందరూ దరఖాస్తు చేసుకునే విధంగా గ్రామంలో రోజు టామ్ టామ్ చేయించాలని పంచాయతీ సెక్రటరీ లను ఆదేశించారు. పెంచికల పాడు, బూడిద పాడు గ్రామాల్లో ప్రజాపాలన ఏర్పాట్లు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత వచ్చిన మొత్తం దరఖాస్తు వివరాలు స్ప్రెడ్ షీట్ లో నింపి పంపాలని అధికారులను సూచించారు. పెబ్బేరు తహశీల్దార్ లక్ష్మి, ఆర్. డబ్ల్యు ఎస్. ఈ మేఘా రెడ్డి, ఇతర అధికారులు అదనపు కలెక్టర్ తో పాటు ఉన్నారు.ం



## వంట గ్యాస్ ఈ కేవైసీ చేయించుకోవడానికి ఆఖరి తేదీ ఏమీ లేదు

**తొర్రూర్ తిరుమల భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు నిరంజన్ రెడ్డి...**

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 28:** వంట గ్యాస్ సిలిండర్ ఈ కేవైసీ చేయించుకోవడానికి ఆఖరి తేదీ అంటూ ఏమీలేదని భారత్ గ్యాస్ వినియోగదారులు భారత్ గ్యాస్ కార్యాలయానికి వచ్చి ఇబ్బందులు పడవద్దని తొర్రూరు తిరుమల భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు కే నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పత్రిక విలేకరులు తొర్రూరు పట్టణ కేంద్రంలోని తిరుమల భారత్ గ్యాస్ తొర్రూరు కార్యాలయానికి వచ్చి ఈకేవైసీ చేయించుకోవడానికి ఆఖరి తేదీ అంటూ ఏదైనా ఉందా అని వివరణ కోరగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.... వినియోగదారులకు తెలియక తొర్రూరు ఏజెన్సీ పరిధిలో ఉన్న గ్రామాలలోని భారత్ గ్యాస్ వినియోగదారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వంట గ్యాస్ పథకంలో భాగంగా 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకం మాకు వర్తించదేమోదనే భయంతో లబ్ధిదారులందరూ కార్యాలయానికి వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్నారని... గ్యాస్ వినియోగదారులు అలాంటి అపోహలు పెట్టుకోకుండా ఈ కేవైసీ చేయించు కోవడానికి ఆఖరి తేదీ అంటూ ఏదీ లేదని తిరుమల గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు నిరంజన్ రెడ్డి తెలిపారు.

## మున్సిపల్ వైస్ ఛైర్మన్ కుర్ర విష్ణు అంత్యక్రియలు ముగిశాయి

**అభిమానుల అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు పూర్తి**

**బాపూజీనగర్ వైకుంఠ ధామంలో అంత్యక్రియలు**

**పెద్ద సంఖ్యలో తరలివచ్చిన బిఆర్ఎస్ అభిమానులు మరియు కార్యకర్తలు**





**మిర్యాలగూడ డిసెంబర్ 28:** మిర్యాలగూడ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కుర్ర విష్ణు (కోటేశ్వర్ రావు) గారు మంగళవారం రోజు గుండెపోటుతో మరణించగా, ఈరోజు పట్టణంలోని బాపూజీనగర్ లో గల వైకుంఠ ధామ%శీ% నందు అంత్యక్రియలను నిర్వహించారు.. అంతకుముందు విష్ణు గారి పార్థివ దేహానికి మాజీ మంత్రివర్యులు, సూర్యపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు, బంగారుగడ్డ లోని వారి నివాసం నుంచి బాపూజీనగర్ వైకుంఠ ధామ%శీ% వరకు అంతిమయాత్ర కొనసాగింది.. కడసారి తమ



అభిమాన నాయకుడిని చూసుకెందుకు బి.ఆర్.ఎస్ అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు....తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు, సూర్యపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, రైతు బంధు సమితి జిల్లా మాజీ అద్యుక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి.ఆర్.ఎస్ నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు, పట్టణ కౌన్సిలర్లు, అంతిమ యాత్రలో పాల్గొన్నారు, మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, వారి కుమారులు నల్లమోతు చైతన్య, సిద్దార్థ పాడెను మోశారు, దారి పొడవునా అభిమానులు బాణాసంచా కాలుస్తూ, పూలు చల్లుతూ విష్ణు గారికి కన్నీటి వీడ్కోలు పలికారు. జోహార్ విష్ణు అన్న అంటూ నినాదాలు చేసారు.

## అద్దె బస్సుల ఓనర్లను ఆదుకోవాలి

**హైయర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ వరంగల్ రీజినల్ అధ్యక్షులు మారుపెల్లి రామిరెడ్డి....**

**హైయర్ బస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొర్రూర్ డిపో మేనేజర్ కు వినతి.**



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 28:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వలన చెయ్యి ఎత్తిన చోటు బస్సు ఆపిన క్రమంలో కెపాసిటీకి మించి బస్సులో ప్రయాణికులు ఎక్కడ వలన అధిక లోడు భారంతో కేఎంపిఎల్ కోల్పోవడమే కాకుండా టైర్ పంచర్ మరియు ఇతర రిపేర్లు వస్తుండడంతో అద్దె బస్సుల ఓనర్లు నష్టపోవాల్సి వస్తుందని ఆర్టీసీ యాజమాన్యం అద్దె బస్సుల ఓనర్లను గుర్తించి వారిని ఆదుకోవాలని అద్దె బస్సుల ఓనర్స్ అసోసియేషన్ వరంగల్ రీజినల్ అధ్యక్షులు మారుపెల్లి రామిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ పరిమళ కు అద్దె బస్సుల తొర్రూర్ డిపో అధ్యక్షులు హనుమాండ్ల రామిరెడ్డి ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల కెపాసిటీ కి మించి బస్సులలో ప్రయాణికులు ఎక్కుతుండడం వలన కేఎంపిఎల్ తగ్గడమే కాకుండా బస్సులు అనేక రిపేర్లు వస్తుండడంతో అద్దె బస్సుల ఓనర్లు అధికంగా నష్టపోతున్నారని ఆర్టీసీ యజమాన్యం స్పందించి ఆర్థికంగా నష్టపోతున్న అద్దె బస్సుల ఓనర్లను సంస్థాగతంగా ఆదుకోవాలని కోరారు. అనంతరం వినతి పత్రం తీసుకున్న డిపో మేనేజర్ పరిమళ స్పందించి తమరు అందజేసిన దరఖాస్తును మా పై అధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. తొర్రూరు డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో హైయర్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపురెడ్డి వెంకటరెడ్డి, సభ్యులు సుధాకర్ హనుమాండ్ల ప్రదీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జడ్పిటిసి, గ్రామ సర్పంచ్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు డిసెంబర్ 28:**



తెలంగాణ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరు గ్యారంటీ పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా గురువారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది.మధిర నియోజకవర్గ బోనకల్ మండల గోవిందాపురం (ఏ) గ్రామంలో గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమం విజయవంతంగా నడిచింది.దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని బోనకల్ మండలం జడ్పిటిసి సుధీర్ బాబు,బోనకల్ మండల బయ్యారపు అశోక్,మధిర సిఐ వసంత కుమార్ బోనకల్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయికుమార్ పర్యవేక్షించటం జరిగింది.అర్హులైన ప్రతి ఒక్కరు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు ఫారాలు అందించవలసిందిగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది,అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు,భాగం నాగేశ్వరరావు, వార్డ్ నెంబర్ సుక్కయ్య, మోటమర్రి సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కావూరి శంకర్రావు, భాగం పాపారావు, రాజారావు, కావూరి జనార్ధన్ రావు, కావూరి మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్ మేడిపల్లి కోటేశ్వరరావు, గోవిందపురం సెక్రటరీ హిమబిందు, మరియు బోనకల్ మండల సెక్రెటరీలు, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది దారా సురేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సంగీతంలో కలకోట సన్నీ

**(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు డిసెంబర్ 28:** బోనకల్ కాదేది సంగీతానికి అనర్హము అంటూ మృదంగము, డోలక్, దప్పు,క్యాషియో లాంటి సంగీత పరికరాలతో సహవాసం చేస్తూ మరో ఏక లవ్యునిలా సంగీతము సాగరంలో అపార ప్రతిభ కనుపరుస్తున్నాడు యంగల ఆశిక్ అజయ్ కుమార్ (అలియాస్ సన్నీ),బోనకల్ మండలం లోని కలకోట గ్రామానికి చెందిన యంగల సన్నీ చిన్ననాటినుండే సంగీతం పట్ల మక్కువ చూపుతూ సరిగమల జడివానలో శృతులు పలికించే సంగీత ఝరి, వంపు సొంపుల నాదాల అల్లికల మీద మృదంగ వాయిద్య విన్యాసమే కాదు ఖంఠ స్వరముతో క్రైస్తవ పాటలు పాడుతూ గమకాలను అవలీలగా అధిరోహిస్తూ శబ్ద తరంగాలను సునాయాసముగా పరికరముల మీద వాయిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు,ఆధ్యాత్మిక మీటింగులే కాదు,రాజకీయ సభల్లో తన ప్రతిభను కనబరుస్తూ,కళాకారుల బృందాలతో సహితం చిర్ర చిటికెన ప్రేలున పూని నాద విన్యాసంలో







మునిగి చిందులేస్తుంది,అంతేకాదు సినీ ఇండస్ట్రీ లో కూడా షో లలో పాల్గొంటూ అసిస్టెంట్ కెమెరా మ్యాన్ గా పనిచేస్తున్నాడు.అతని ప్రతిభను గుర్తించి తల్లి దండ్రులు చిన్న నాటినుండి ప్రోత్సాహిస్తున్నారు,తమ్ముడు కౌశిక్ విజయ్ కుమార్ సహితం సంగీత పరికరాలను ప్లే చేయటం కొసమెరుపు ,పాస్టర్ దినకరణ్ మ్యూజిక్ ని ప్రేరణగా తీసుకొని ముందుకు వెళుతున్నారు.ఇతను కలకోట గ్రామ సర్పంచ్ యంగల దయామణి అమరయ్య ల జ్యేష్ఠ కుమారుడు,తల్లీ తండ్రి ఉన్నత విద్యావంతులు కావటం విదితమే,వర్ధమాన కళాకారుడు అయిన సన్నీ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిద్దాం...